క్లుప్తంగా

తహసీల్దార్లుగా బాధ్యతల స్వీకరణ


జయంత్


శ్రీనివాస్

దుబ్బాక: దుబ్బాక మండల నూతన తహసీల్దార్‌గా జింక జయంత్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన దీంతో కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలంలో విధులు నిర్వహించారు. ఇక్కడ పనిచేసిన సలీంమియా సిద్దిపేట రూరల్ మండలానికి బదిలీ అయ్యారు.

మద్దూరు(హుస్నాబాద్): మద్దూరు తహసీల్దార్‌గా సీహెచ్ శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డీఏఓగా విధులు నిర్వహిస్తున్నారు. బదిలీలో భాగంగా మద్దూరు తహసీల్దార్ నియమితులయ్యారు. కాగా ఇక్కడ తహసీల్దార్ పనిచేసిన భూపతి రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీపై వెళ్లారు.

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి


దుబ్బాకలో నిరసన వ్యక్తం చేస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

దుబ్బాక: జీపీఎఫ్ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో జరుగుతున్న తొలి మెట్టు శిక్షణ కార్యక్రమం భోజన విరామ సమయంలో టీపీటీఎఫ్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి మాట్లాడారు. 2006 నుంచి 2022 సంవత్సరం వరకు జెడ్పీజీపీఎఫ్‌కు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.2,741 కోట్ల వడ్డీ బకాయిని వెంటనే చెల్లించాలన్నారు. బూస్టర్ స్కీం బకాయి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాలకు హాజరయ్యే ఉపాధ్యాయులకు కనీస వసతుల కల్పనకు సరిపడా బడ్జెట్ కేటాయించాలన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు నర్సింహరెడ్డి, విష్ణువర్ధన్, రాజేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విఠల్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సస్యరక్షణ చేపట్టాలి


వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి ప్రవీణ్‌కుమార్

దుబ్బాకరూరల్: మండలంలోని రాజక్కపేట గ్రామ రైతులు సాగుచేస్తున్న వరి పంటలను మండల వ్యవసాయాధికారి ప్రవీణ్‌కుమార్ గురువారం పరిశీలించారు. వరి పంట ఎర్రబడటం, కాండం తొలిచే పురుగు ఆశించినట్లు గుర్తించామన్నారు. పురుగు ఉధృతి గత వానాకాలం నుంచే ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులందరూ సామూహిక సస్యరక్షణ చేపడితే పురుగు ఉధృతిని నివారించవచ్చొన్నారు. ఆయన వెంట రైతు బంధు కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు టున్నారు.

ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్ష కార్యదర్శుల నియామకం

చేర్యాల(సిద్దిపేట): తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాశ్ జారీ చేసిన ఉత్తర్వులను గురువారం మహాసభ రాష్ట్ర కార్యదర్శి గీస భిక్షపతి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాట యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి సాగర్, వీరన్నపేట సర్పంచ్ కొండపాక భిక్షపతి, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మద్దూరు(హుస్నాబాద్): ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన చొప్పరి సాగర్ నియమితులయ్యారు. నియామక పత్రాన్ని ఎమ్మెల్సీ, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాశ్ గురువారం అందజేశారు.

ఎస్సీసెల్ మండల అధ్యక్షుడిగా లింగాల కృష్ణ

తొగుట(దుబ్బాక): కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా తుక్కాపూర్‌కు చెందిన లింగాల కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు కొండపాక విజయ్‌కుమార్ నియామక పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామన్నారు.

రుణమాఫీ.. రైతుల హ్యాపీ

అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రైతులు తీసుకున్న పంట రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించడం ఆయా నియోజకవర్గాల్లో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. రైతుల సంక్షేమానికి కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అందులో భాగమే రైతుబీమా, రైతుబంధు పథకాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తూ రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు.


గజ్వేల్‌రూరల్: గజ్వేల్ పట్టణంలోని మినీ క్యాంపు కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి తదితరులు


దుబ్బాకలో క్షీరాభిషేకం చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ కైలాశ్


వర్గల్‌లో...


నంగునూరు(సిద్దిపేట): సిద్దన్నపేటలో ..


బెజ్జంకిలో ..


మద్దూరు(హుస్నాబాద్): మద్దూరులో..


కొండపాక(గజ్వేల్): కొండపాకలో ..

దత్తత పేరిట ఎమ్మెల్యే దగా

ప్రవీణ్‌రెడ్డి ధ్వజం

కోహెడరూరల్(హుస్నాబాద్): మైసంపల్లి గ్రామాన్ని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ దతత్త తీసుకోవడం అంతా బూటకమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మైసంపల్లి గ్రామంలో పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న, గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే దత్తత గ్రామంలో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని, పేదల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. బంగారు తెలంగాణ చేస్తానని చెప్పిన సీఎం కేసీఆర్ పేదలకు ఏమి న్యాయం


సమస్యలు తెలుసుకుంటున్న ప్రవీణ్‌రెడ్డి

చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బస్వారాజు శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతకింది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సమస్యలు పట్టవా

కోహెడరూరల్(హుస్నాబాద్): గ్రామీణ ప్రజల సమస్యలు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు పట్టావా అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి ప్రశ్నించారు. గురువారం మండలంలోని శ్రీరాములపల్లి, తీగలకుంటపల్లి, సోమరంపల్లి రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ ఎమ్మెల్యేకు ఎన్నికల హామీ గుర్తుందా అని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో గుంతల రోడ్లను బాగు చేయిస్తానని ఇచ్చిన హామీ ఏమైందన్నారు. రెండు రోజుల్లో వాటిని పూడ్చకుంటే తన సొంత ఖర్చులతో బాగు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, సర్పంచ్ మ్యాక చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆడపిల్లలు అవగాహన పెంచుకోవాలి

రాయపోలు(దుబ్బాక): ఆడపిల్లలు సమాజంలో జరుగుతున్న సంఘటనలపై అవగాహన పెంచుకోవాలని తొగుట సీఐ కమలాకర్ సూచించారు. రాయపోలు మండల పరిధిలోని అనాజీపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం షీ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యవివాహాలు చేస్తున్నారని, వాటిని ఎదురించాలన్నారు. ఆకతాయిలు ఇబ్బంది పెడితే వెంటనే షీటీమ్స్‌కి సమాచారం అందించాలన్నారు. అత్యవసర సమయాలలో డయల్ 100, సైబర్ నేరాలకు 1930కి, చిన్నపిల్లలు, మహిళల భద్రతకు 1098 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం


గంగాపూర్‌లో మాట్లాడుతున్న సర్పంచ్ లింగారెడ్డి

చిన్నకోడూరు(సిద్దిపేట): తల్లి పాలు బిడ్డకు ఆరోగ్యమని సర్పంచ్ లింగారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గంగాపూర్, చౌడారం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లి పాల ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లి పాలు పట్టిస్తే రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బిడ్డకు తల్లి పాలు శ్రేష్టమన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు శారద, తిరుమల, ఏఎన్ఎం శైలజ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): పిల్లలకు పౌష్టికాహారం అందిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని పట్టణ పరిధిలోని 3వ వార్డు కౌన్సిలర్ మంగోలు చంటి అన్నారు. గురువారం అంగన్‌వాడీ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని అందజేశారు.

ఓటాబందు కొనసాగించాలి

మిరుదొడ్డి(దుబ్బాక): ఓటాబందు ఇస్సాదారుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం ధర్నా నిర్వహించారు. వీఆర్ఏలకు ఇచ్చిన జీఓ 81 రద్దుచేయాలని డిమాండ్ చేశారు. లష్కర్లుగా సుంకరి ఇస్సాదారులను మాత్రమే నియమించాలన్నారు.

ఎల్ఓసీలు అందజేత


దుద్దెడలో ఎల్ఓసీ అందజేస్తున్న నూనె కుమార్

గజ్వేల్‌రూరల్: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి గురువారం అన్నారు. గజ్వేల్‌కు చెందిన రాజిరెడ్డి అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లగా రూ.3.50 లక్షల ఎల్ఓసీ మంజూరు చేశారన్నారు.

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని దుద్దెడకు చెందిన ఫారుఖ్ కిడ్నీకి సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లి రూ.4లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. ఈ పత్రాన్ని గురువారం అందజేశారు.

ఎన్‌సీసీ కేడెట్లకు అభినందనలు

గజ్వేల్‌రూరల్: పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లోగల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ కేడెట్లు ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంప్ శిక్షణ పూర్తి చేసుకోవడంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ భవానీ విద్యార్థులను అభినందించారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ సికింద్రాబాద్‌లోని ఈఎంఈ సెంటర్‌లో గతనెల 24 నుంచి ఆగస్టు 3 వరకు ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంపులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రేమ్‌కుమార్, మహేష్, భూపాల్, మస్తాన్, శ్రీశైలం శిక్షణ పూర్తి చేసుకున్నారని చెప్పారు.



నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తోంది. నులిపురుగుల కారణంగా పిల్లల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపం, ఆకలి మందగించడం, బలహీనత, కడుపునొప్పి, వాంతులు, అతిసారం, బరువు తగ్గడం తదితర లక్షణాలు కనిపిస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఇందుకోసం నులిపురుగుల నివారణ మాత్రలు పిల్లలకు వేయించాలన్నారు.


మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డిలో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న ప్రజాప్రతినిధులు


హుస్నాబాద్‌రూరల్: గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న ఎంపీపీ మానస


రాయపోలు(దుబ్బాక): రాయపోలు ఉన్నత పాఠశాలలో ..

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

జగదేవ్‌పూర్(గజ్వేల్): తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటన మండల పరిధిలోని అలిరాజ్‌పేట్‌లో గురువారం జరిగింది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ధర్మారం ప్రవీణ్, భాగ్య దంపతులకు ఇద్దరు పిల్లలున్నారు. ప్రవీణ్ జగదేవ్‌పూర్‌లోని గ్యాస్ గోదాంలో పనిచేస్తుండగా, భాగ్య వ్యవసాయ పనులకు వెళ్తుంది. రోజుమాదిరిగానే గురువారం ఉదయం పిల్లలను పాఠశాలకు పంపి వారు తమ పనులకెళ్లారు. సాయంత్రం పాఠశాల నుంచి వచ్చిన పిల్లలు ఇంటి తలుపులు తెరుచుకొని ఉండటం, ఇంట్లో ఎవరూ లేకపోవడంతో అనుమానం వచ్చి చుట్టుపక్కల వారికి చెప్పగా, వారు ప్రవీణ్‌కు సమాచారం ఇచ్చారు. వారు ఇంటికి వచ్చి చూడగా బీరువా తలుపులు తెరిచి ఉండటం, అందులోని


ఇంట్లో చిందరవందరగా పడిఉన్న వస్తువులు

వస్తువులు చిందరవందరగా పడి ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. జగదేవ్‌పూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. నాలుగు తులాల బంగారం, పది తులాల వెండి, రూ.40 వేల నగదు చోరీ చేసినట్లు ప్రవీణ్ పోలీసులకు తెలిపాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తండాలోనే పంచాయతీ భవనం

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని మైసమ్మ వాగు తండాలో గ్రామ పంచాయతీ భవనం నిర్మించాలని తండా వాసులు డిమాండ్‌చేశారు. ఈ మేరకు గురువారం డీపీఓ, రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.20 లక్షలు మంజూరు చేసిందన్నారు. అయితే సర్పంచ్ నందబోయిన లావణ్య తండాకు కిలోమీటర్ దూరంలో నిర్మించాలని చూస్తున్నారని ఆరోపించారు. తండాల్లో గ్రామ పంచాయతీ భవనం నిర్మించాలని కోరారు.

'కుర్ర' ఎంపికపై హర్షం

సిద్దిపేటజోన్: గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా కుర్ర సత్యనారాయణ ఎంపిక చేయడంపై ఏకలవ్య ఎరుకల సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం సిద్దిపేటలో ఏకలవ్య వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

పేదలకు అండగా నిలవాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పేదలకు సేవా కార్యక్రమాల ద్వారా అండగా నిలవాలని అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మారాములు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో సిద్దిపేట జిల్లా గవర్నర్ సోమ వనజ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.

గొల్ల, కురుమల జీవితాలలో వెలుగులు

వర్గల్ జెడ్పీటీసీ బాలూయాదవ్

వర్గల్(గజ్వేల్): గొల్ల, కురుమల జీవితాలలో సీఎం కేసీఆర్ వెలుగులు నింపారని వర్గల్ జెడ్పీటీసీ బాలూయాదవ్ అన్నారు. గురువారం మండలంలోని మాదారంలో ఎంపీపీ లతరమేష్‌గౌడ్‌తో కలిసి లబ్ధిదారులకు రెండో విడత గొర్రెల యూనిట్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపద సృష్టితో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ గొల్ల, కురుమలకు గొర్రెల యూనిట్ల పంపిణీ చేపట్టారని పేర్కొన్నారు. తొలి విడతలో యూనిట్ విలువ రూ 1.20 లక్షలు ఉండగా, రెండో విడత రూ 1.75 లక్షలకు పెంచారన్నారు. పశువైద్యాధికారి డాక్టర్ సృజన మాట్లాడుతూ రెండో విడత కింద మాదారానికి 5, జబ్బాపూర్‌కు 3, నాచారం గ్రామానికి 7 యూనిట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్రం, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఫరూక్ పాల్గొన్నారు.


మాదారంలో లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ బాలూయాదవ్ తదితరులు

తాగునీటికి కటకట

- వారం రోజులుగా భగీరథ నీటి సరఫరా బంద్
- వర్షాకాలంలోను తప్పని నీటి కష్టాలు
- వాటర్ ట్యాంకర్లే దిక్కు

హుస్నాబాద్: వర్షా కాలంలోను తాగునీటి కష్టాలు తప్పడం లేదు. వారం రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. పట్టణంలో 7,630 నల్లా కలెక్షన్లు ఉన్నాయి. మహ్మదాపూర్‌లోని మిషన్ భగీరథ నీటి సంపు వద్ద ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్ ట్రాన్స్‌ఫార్మర్లు నీటిలో మునగడంతో నీటి సరఫరా నిలిపివేశారు. దీంతో పట్టణ ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు. భగీరథ నీళ్ల రాని సమయంలో మున్సిపల్ నీటిని సరఫరా చేయాల్సి ఉంటుంది. పాతపైపులైన్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. పాత పైపులైన్ కనెక్షన్ లేనివారు, కేవలం భగీరథ నీటి కనెక్షన్ ఉన్నవారు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అయినా నీరు సరిపోవడంలేదు. వాటర్ సరఫరాకు కావల్సిన ట్యాంకర్లు లేకపోవడంతో పొరుగు గ్రామాల నుంచి అద్దెకు తెచ్చి నీటిని సరఫరా చేస్తున్నారు.


వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నాం



మిషన్ భగీరథ సంపు వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు నీట మునగడంతో నీటి సరఫరా నిలిపివేశారు. ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాం. ఫోన్ చేసి నీళ్ల కావాలని అడిగిన వారికి వాటర్ ట్యాంక్ ద్వారా అందిస్తున్నాం. ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. మరో రెండు రోజుల్లో నీటి సమస్య పరిష్కారమవుతుంది.

– ఆకుల రజిత, మున్సిపల్ చైర్‌పర్సన్, హుస్నాబాద్

సంక్షిప్త వార్తలు

◆ **వరద బాధితులను ఆదుకోవాలి**

చేర్యాల(సిద్దిపేట): ఇటీవల కురిసిన వర్షాలకు వచ్చిన వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం నాయకులు కోరారు. గురువారం మండలం కేంద్రంలో వరద బాధితుల సహాయ నిధి సేకరణ చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు నష్ట పరిహారం కోసం కేటాయించిన రూ.500 కోట్లు సరిపోవన్నారు. విపత్తు నష్ట పరిహారం కోసం రూ.2 వేల కోట్లు సాయం అందించేలా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

◆ **ముదిరాజ్ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షుకి సన్మానం**

జగదేవ్‌పూర్(గజ్వేల్): ముదిరాజ్‌లు ఐకమత్యంగా ఉంటూ రాజకీయాల్లో రాణించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షుడు తిగుల్ల సత్యం అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర



నూతన కమిటీని శాసన మండలి వైస్‌చైర్మన్ బండ ప్రకాశ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జగదేవ్‌పూర్ మండలం అంతాయిగూడ గ్రామానికి చెందిన సర్పంచ్ సత్యంను జిల్లా యూత్ అధ్యక్షుడిగా ఎనుకున్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షుడు రాగుల రాజు ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సురేశ్, బాలరాం, నర్సింహులు, భిక్షపతి, రాజు, శ్రీనివాస్, కరుణాకర్ పాల్గొన్నారు.

◆ **విద్యుదాఘాతంతో పాడిఆవు మృతి**

మద్దూరు(హుస్నాబాద్): విద్యుత్ షాక్‌తో పాడిఆవు మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని లద్నూరు గ్రామానికి చెందిన రైతు ఖాజా ఇదాయతుల్లా సిద్దిఖీ రోజుమాదిరిగానే తన పాడిఆవును పొలంలో వదిలాడు. మేత మేస్తున్న క్రమంలో విద్యుత్ స్తంభానికి తాకడంతో విద్యుదాఘాతంతో మృతి చెందింది. ఆవు విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందని రైతు వాపోయాడు. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

◆ **పాఠశాలకు వంట పాత్రలు బహూకరణ**

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని వీరన్నపేట గ్రామానికి చెందిన ఇద్దరు వైద్యులు ఎర్రం రవీందర్, ఎర్రం శ్రీనివాస్ తమ తండ్రి ఎర్రం భద్రయ్య జ్ఞాపకార్థం రూ.10 వేల విలువగల వంట పాత్రలను జెడ్పీహెచ్ఎస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ఉన్నత స్థాయికి చేరినవారు పాఠశాలకు చేయూత అందించడం అభినందనీయమని అన్నారు.

◆ **బాధ్యతలు చేపట్టిన రంగాకృష్ణ**

సిద్దిపేటకమాన్: గజ్వేల్ అదనపు ఇన్‌స్పెక్టర్‌గా రంగాకృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. సీపీ శ్వేతను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అలాగే ములుగు ఎస్ఐ నెల క్రితం సీఐగా పదోన్నతి పొంది గజ్వేల్ అదనపు ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. అదేవిధంగా ములుగు ఎస్ఐగా విజయ్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు.



◆ **ఓటుహక్కును వినియోగించుకోవాలి**

బెజ్జంకి(సిద్దిపేట): వజ్రాయుధం లాంటి ఓటుహక్కును ప్రజలు వినియోగించుకోవాలని బెజ్జంకి ఎస్ఐ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. రెవెన్యు శాఖ ఆధ్వర్యంలో ఓటుహక్కు వినియోగంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

◆ **నిజాయితీగా పనిచేస్తే మద్దతు**

హుస్నాబాద్: బదిలీపై వచ్చిన మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ స్ఫూర్తి అసోసియేషన్ ప్రతినిధి బృందం గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నిజాయితీగా, జవాబుదారితనంతో పనిచేస్తే ప్రజల పక్షాన మద్దతుగా నిలబడుతామన్నారు. కార్యక్రమంలో స్ఫూర్తి అసోసియేసన్ అధ్యక్షుడు పందిల్ల శంకర్, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, సంస్థ ప్రతినిధులు దూడం నాగభూషణం, గౌరిశెట్టి వీరేశం, పబ్బ సాంబమూర్తి పాల్గొన్నారు.

◆ **ఏఐఎఫ్‌బీ జాతీయ ప్రధాన కార్యదర్శితో భేటీ**

కోహెడరూరల్ (హుస్నాబాద్): ఆలిండియా ఫార్వర్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్‌ను ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు గవ్వ వంశీధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో పార్టీ పురోగతి, రాజకీయాలపై చర్చించారు.